

**ఎ.వి. పటేల్**
అధ్యక్షులు

# MESSAGE

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం డైరీ 2018 విడుదలసందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్న గెజిటెడ్ ఆఫీసర్స్‌కు మా హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. రాష్ట్రాభివృద్ధిలో గెజిటెడ్ అధికారులకృషి మరువలేనిది. ఎండనక వాననక రేయింబవళ్ళు కష్టపడుతున్న అధికారులకుటుంబాలకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

భారతదేశంలో అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న మన రాష్ట్రానికి పేరు రావటానికి అధికారులకృషి అసమానమైనది. ముఖ్యమంత్రి ఆశయాలు కొరకు గెజిటెడ్ అధికారులసేవలు మరవలేనివని తెలియచేస్తున్నాం.

కర్తవ్య నిర్వహణలో బెదిరింపులకు దూషణలకు భయపడకుండా చట్ట ప్రకారం విధులు నిర్వహణలో అవరోదాలను అధిగమించటం సామాన్యమైన విషయం కాదు.గెజిటెడ్ అధికారులహక్కులకు భంగం కలిగిన ప్రతి సందర్భంలో మా సంఘం వారిపక్కన నిలిచింది అని గర్వంగా తెలియజేస్తున్నాం.

హైదరాబాద్ నుంచి అమరావతికి తరలి వచ్చే సందర్భంలో మహిళా ఉద్యోగులమానసిక ఆవేదనను అశాంతిని సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం వారు మా సమస్యలను సావధానంగా విని అన్ని సమస్యలను పరిష్కరించటం మా ఆందోళన దూరం చెయ్యటం వారికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం.

సమైక్యాంధ్ర ఉద్యమంలో మేదోమదనం చేసి పోలవరం ప్రాజెక్టు నేషనల్ ప్రాజెక్ట్‌గా రావటానికి అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ తయారయ్యే సీలేరు ప్రాజెక్ట్ మన రాష్ట్రానికి రావటానికి, విభజన బిల్లులో లోపాలను అప్పటి కేంద్ర, రాష్ట్ర అధిపతులకు తీసుకువెళ్ళటం గెజిటెడ్ అధికారులముందుచుపును చూపిస్తుంది. సమైక్యాంధ్ర ఉద్యమంలో నిజాయితీగా పోరాటం చేసిన వారు గెజిటెడ్ అధికారులే అని తెలియజేస్తున్నాం.

గెజిటెడ్ అధికారులబదిలిల్లో కౌన్సిలింగ్, అక్రమా డిప్యూటేషన్ పాలనా పరమైన బదిలిల్లో తప్పకుండా కారణం రాసే విధంగా చెయ్యటంలో వికలాంగులచట్టం మొట్టమొదటగా మన రాష్ట్రంలో అమలయ్యే విధంగా మా అసోసియేషన్ ఎంతో కృషి చేసిందని తెలియచేస్తున్నాం. పశు సంవర్ధక శాఖలో అధికారులవిభజన సందర్భంగా జీతాలు రాని పరిస్థితిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించాం.

పాలనలో పారదర్శకంగా ఉండటానికి ఇ-ప్రగతి ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా లభించటానికి గెజిటెడ్ అధికారులకృషి చేస్తామని, గెజిటెడ్ అధికారులు అందరికి ఇళ్ళ స్థలాలు, ప్రతి జిల్లాలో గెజిటెడ్ భవన్ నిర్మాణానికి ఉత్సాహంగా ఉల్లాసంగా కర్తవ్య నిర్వహణకు సదుపాయాల కల్పనా కోసం కృషి చేస్తామని మన గెజిటెడ్ అధికారుల ఫోరం ప్రభుత్వగుర్తింపు కోసం అందరు సభ్యత్వం తీసుకోవాలని, విజ్ఞప్తి చేస్తున్నాం.

"గెజిటెడ్ అధికారులు కుల, మత వివక్షతకు తావు లేకుండా
పారదర్శకంగా అంకిత బావంతో పనిచేస్తామని తెలియజేస్తున్నాం"

భవదీయుడు

A. Patel

**ఎ.వి. పటేల్**
అధ్యక్షులు